


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు 11

## మైత్రివనంలో
# అగ్నిప్రమాదం

**ఘటనా స్థలాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపార సముదాయం మైత్రివనంలో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా కలకలం రేగింది. కేబుల్ ప్యానెల్స్ బర్న్ కావడంతో భారీగా పొగలు అలుముకుని అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలిసిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వివరాల సేకరణ: ప్రమాదం జరిగిన తీరును, దానికి గల కారణాలను అధికారులను అడిగి కమిషనర్ మరియు ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఫైర్ సేఫ్టీ సిబ్బంది తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణనష్టం తప్పింది: ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడం, ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు మిగతా 2లో

# ప్రజల చెంతకు జలమండలి

- తెల్లవారుజాము నుంచే బస్తీల్లో ఎండీ అశోక్ రెడ్డి పర్యటన
- ముఖ్యమంత్రి ఆదేశాలతో 'బస్తీ బాట' కార్యక్రమం ప్రారంభం.
- నీటి వృథా చేస్తే జరిమానా తప్పదు : ఎండీ హెచ్చరిక.
- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలో తమ సేవలను సమర్థవంతంగా అందించే విధంగా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి.. ప్రజలనుంచి నేరుగా సమస్యలు తెలుసుకునే విధంగా 'జలమండలి.. బస్తీ బాట ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఉదయం 6 గంటలకు శేరిలింగంపల్లి వార్డులోని శంకర్ నగర్, హుడా కాలనీ, దీప్తి శ్రీ నగర్, మియాపూర్ ప్రాంతంలో పర్యటించారు. శంకర్ నగర్ లో నీటి సరఫరా సమయంలో పలు ఇండ్లలో తనిఖీలు చేసి మిగతా 2లో

# చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం ఆర్ కృష్ణయ్య భారీ ప్రదర్శన

- 42 శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపాలి
- ఇందిరా పార్క్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ
- మోసం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టం
- 42 శాతం తోనే ఎన్నికలకు వెళ్లాలి
- గత రెండు ఏండ్లుగా వందలసార్లు ప్రకటించిన కాంగ్రెస్
- బీసీల ఐక్యతతోనే మెజారిటీ స్థానాలు గెలిచాం
- హైకోర్టులో 42 శాతం కేసును త్వరగా విచారించాలి
- 243 డి6 ప్రకారం రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్రానికి ఉంది
- ప్రభుత్వం బలంగా కేసు వాదిస్తే గెలుస్తాం
- బిసి జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చట్టబద్ధ 42 శాతం రిజర్వేషన్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికలను జరపాలంటూ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఇంద్ర పార్క్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బీసీ నేతలతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ , జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం లు సారధ్యం వహించగా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య ,విద్యార్థి సంఘం అధ్యక్షుడు పగిళ్ల సతీష్, హాస్టల్ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పర్ల గొర్ల మోడీ రాందేవ్, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్ పాల్గొన్నారు. ఈ భారీ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ప్రదర్శనలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసంపై ఆగ్రహిస్తూ అడుగడుగునా మిగతా 2లో

# చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం ఆర్ కృష్ణయ్య భారీ ప్రదర్శన

**మొదటి పేజీ తరువాయి :**ప్రభుత్వ తీరును మీడియాతో మాట్లాడుతూ ఎండగట్టారు. రిజర్వేషన్లను పెంచే అధికారం ఆర్టికల్ 243డి 6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని నొక్కి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ఉన్నందున హైకోర్టులో బలంగా వాదించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు చట్టబద్ధ 42 శాతం రిజర్వేషన్లతోనే జరపాలని సూచించారు. ప్రస్తుతం పార్టీల పరంగా ఇచ్చిన రిజర్వేషన్లు అప్రస్తుతం అని, చట్టబద్ధంగా ఇస్తేనే భవిష్యత్తులో బీసీలకు డోకా ఉండదని చెప్పారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని వందలసార్లు 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల్లో కల్పిస్తామని ప్రకటించి, ప్రస్తుతం మోసం చేస్తుందని ఆగ్రహించారు. మున్సిపల్ చైర్మన్ లలో బీసీలకు 61%, కార్పొరేషన్ లో 58%, సర్పంచ్లలో 53% కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు చెబుతున్న, అది తాత్కాలికమే అన్నారు. రాష్ట్ర బంద్ తో బి సీ రిజర్వేషన్ల అంశం గ్రామ స్థాయి వరకు వెళ్లిందని, దీంతో బీసీలంతా చైతన్యవంతంతో ఐక్యంగా ఉన్నారని చెప్పారు. హైకోర్టులో 42 శాతం రిజర్వేషన్ల కేసును త్వరగా విచారణ చేపట్టేలా ప్రభుత్వం చూడాలని, కేసును బలంగా వాదించి బీసీల హామీని నెరవేర్చాలని కోరారు. చట్టబద్ధ రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుపకుంటే కాంగ్రెస్ అంతు చూస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు భీమ్రాజ్, అంజి గౌడ్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్ తదితర నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల చెంతకు జలమండలి



**మొదటి పేజీ తరువాయి :**నీటి నాణ్యతను పరిశీలించారు. నేరుగా వినియోగదారులతో ముచ్చటించిన జలమండలి ఎండీ సరఫరా సమయాలు, సరిపడా నీరు సరఫరా అవుతున్నాయో, లేదో అడిగి తెలుసుకున్నారు. దానికి వారు అవసరానికి సరిపోతున్నాయని ఎండీ చెప్పారు. మరో ఇంటిని సందర్శించిన ఎండీ తాగునీటితో ప్రాంగణం కడిగి నీటిని వృథా చేయడంతో యజమానిని పిలిచి.. విలువైన నీటిని వృథా చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేసారు. నీటి ప్రాంగణాలు కడగటానికి మాపు లేదా వస్త్రాన్ని వినియోగిస్తే నీటి వృథా ఉండదని హితవు పలికారు. ఇది మళ్ళీ పునరావృత్తం అయితే పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు.తదుపరి.. మరొక ఇంటిలో బోరు నీటిని మొక్కలకు, ప్రాంగణం కడగడం చూసిన ఎండీ ఇంకుడు గుంత నిర్మించేంత ఖాళీ స్థలం ఉండటంతో ప్రాంగణంలోని వృథా నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించుకోవాలని సూచించారు. రూఫ్ వాటర్, వాన నీటిని భూమిలోకి ఇంకించేవిధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. దానికి జలమండలి సాంకేతిక సహాయం అందిస్తుందని ఇంటి యజమానికి చెప్పారు.అనంతరం హుడా కాలనీలో సీవరేజ్ మ్యాన్ హోల్ డీ-సిల్టింగ్ పనులను పరిశీలించిన ఎండీ.. మాల్ హోల్ లలో వెలువడ్డ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. రోడ్డుకు సమాంతరంగా లేని మ్యాన్ హోళ్ళను, ధ్వంసమైన మ్యాన్ హోళ్ళను గుర్తించి పునర్నిర్మాణం చేయమని సూచించారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించమని చెప్పారు. అనంతరం మియాపూర్ ప్రధాన రహదారిపై సీవరేజ్ చొకేజి అయిన మ్యాన్ హోల్ వద్ద డీ-సిల్టింగ్ పనులను పరిశీలించారు. మాన్ హోల్ చొకేజి కారణాలను ఆరాతీయగా.. ప్రధాన రహదారిపై కొత్త రోడ్డు నిర్మించే సమయంలో సంబందించిన శాఖ మ్యాన్ హోళ్ళను మూసివేశారని, దాంతో సీవరేజ్ లైన్ లో సిల్ట్ చేరి సమస్య తలెత్తిందని.. కొత్త రోడ్డు నిర్మాణంతో మ్యాన్ హోళ్ళ గుర్తింపు కష్టతరంగా మారిందని అధికారులు ఎండీకి వివరించారు.దానికి ఎండీ తాత్కాలికంగా సీవరేజ్ లైన్ ను సమీపంలోని ట్రంక్ మెయిన్ కు మళ్ళించి సమస్యను తగ్గించాలని సూచించారు. శాశ్వత పరిష్కారంగా చొకేజి అయిన లైనుకున్న మ్యాన్ హోళ్ళను గుర్తించడానికి మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు చెప్పారు. జలమండలి పరిధిలో తాగునీటి, మురుగునీటి సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి 'జలమండలి.. బస్తీ బాట' కార్యక్రమాన్ని రూపొందించిందని, ఇందులో భాగంగా ఎండీ నుంచి మేనేజర్ వరకు ప్రతీ మంగళవారం, బుధవారం, శుక్రవారం, శనివారం ఉదయం 7 గంటలనుంచి 10 గంటల వరకు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. అనంతరం యధావిధిగా కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వివరించారు.ఈ పర్యటనలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడి.. మంచినీరు, సీవరేజ్ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించుకుంటారని చెప్పారు. అలాగే, నీటి వృథాను తగ్గించి, భూగర్భ జలాలను పెంచే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎస్ఆర్ నగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన జెఎండీ మయాంక్ మిట్టల్ ఎస్ఆర్ నగర్ డివిజన్ పరిధిలో ఫతేనగర్ సెక్షన్ పరిధిలోని కైలాశ్ నగర్ పరిసర ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఎంసీసీ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. కాలనీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ ఫిల్లింగ్ పాయింట్లను సెక్షన్ కార్యాలయ ప్రాంగణానికి మార్చాలని సూచించారు. అనంతరం ప్రశాంత్ కాలనీలో వచ్చిన మురుగు ఓవర్‌ఫ్లో ఫిర్యాదును పరిశీలించారు. ఫతేనగర్ సెక్షన్ పరిధిలోని కైలాశ్ నగర్‌లో నిర్వహించిన తనిఖీలో, నీటి సరఫరా నాణ్యత, ప్రెషర్,షెడ్యూల్ అమలు సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు.హైదరాబాద్ రీజియన్ ఈడీ స్వామ్రాట్ అశోక్ ఫాతిమా మస్జిద్, టోలిచౌకిలో కలుషిత నీటి ఫిర్యాదులు, లో-ప్రెషర్ ఫిర్యాదులు, షేక్‌పేట్, నానల్ నగర్ ప్రాంతాల్లో సీవరేజ్ సమస్యల పరిస్కారానికై అధికారులతో చర్చించారు.సుభాష్ నగర్, గణేష్ గ్రౌండ్, నెహ్రూ నగర్, గురుమూర్తి నగర్, కేపీహెచ్ బి కాలనీ, ఆదర్శ్ నగర్, ఇందిరా నగర్, పద్మా నగర్ ప్రాంతాల్లో అధికారులతో పాటు పర్యటించిన సైబరాబాదాద్ రీజియన్ ఈడి సంతోష్.మల్కాజిగిరి రీజియన్ ఈడీ పంకజ అధికారులతో రామంతాపూర్ సెక్షన్ పరిధిలోని శ్రీనివాసపురంలో బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. దీర్ఘకాలిక కలుషితం నీటి సరఫరా కాలుష్య ఫిర్యాదుల మరమ్మత్తు పనులు పరిశీలించారు. నీటి సరఫరాను పరిశీలించి, సరఫరా సమయంలో తాగునీటి నాణ్యత తనిఖీ చేశారు.ఉదయం 6 గంటలనుంచే జలమండలి సిజిఎంలు, జీఎంలు, అధికారులు క్షేత్ర తనిఖీలు నిర్వహిస్తూ తమ తమ పరిధిలో నీటిసరఫరా సివరేజ్ పనులను మెరుగుపరిచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి సీజీఎంలు, జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# మైత్రివనంలో అగ్నిప్రమాదం

**మొదటి పేజీ తరువాయి :**ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు భరోసా: మైత్రివనంలో పనిచేసే సిబ్బంది, సందర్శకులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ భరోసా ఇచ్చారు. భద్రతా చర్యలకు ఆదేశం: భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్, భద్రతా వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అనునిత్యం ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

## ప్రమాదాల నివారణలో

# ప్రభుత్వం విఫలం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్‌పేట,మేజర్ న్యూస్:నగరంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం అమీర్‌పేట మైత్రివనం వద్ద గల నీలగిరి బ్లాక్‌లో జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాద స్థలాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఫైర్, పోలీస్ అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. స్థానికులు సకాలంలో స్పందించడం వల్ల ప్రాణనష్టం తప్పిందని, అయితే రద్దీగా ఉండే ఇలాంటి భవనాల్లో తగిన భద్రతా చర్యలు లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.గతంలో చార్మినార్ గుల్జార్ హౌస్‌లో జరిగిన ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారని,సంగారెడ్డిలోని సిగాచి ప్రమాద బాధితులకు ఇస్తామన్న కోటి రూపాయల పరిహారం ఇప్పటికీ అందలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ?తమ ప్రభుత్వ హయాంలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేసేవారమని,ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప శాశ్వత నివారణ చర్యలు తీసుకోవడం లేదని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవన నిర్వాహకులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ బీఆర్ఎస్ నాయకులు హన్మంతరావు,అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పాఠశాలలో తరగతి గదుల అభివృద్ధి: సుధా రెడ్డి ఫౌండేషన్, మెయిల్ ఫౌండేషన్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సుధా రెడ్డి ఫౌండేషన్, వీజుxూ ఫౌండేషన్‌తో కలిసి, ఇర్రుమ్ మంజిల్‌లోని రబీంద్ర నికేతన్ హై స్కూల్ విద్యార్థులకు మద్దతుగా తరగతి గదుల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఈ పాఠశాలను మెయిల్ ఫౌండేషన్ సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్మించాయి. వెనుకబడిన వర్గాల పిల్లల దైనందిన విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి అన్నారు: ఇంట్లో అనేక సవాళ్లు ఎదుర్కొనే పిల్లలకు సరైన బెంచీ మరియు కుర్చీ కేవలం ఫర్నిచర్ మాత్రమే కాదు. అది వారికి స్థిరత్వం మరియు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ప్రతి చిన్నారికి గౌరవప్రదమైన విద్యాభ్యాస స్థలం లభించాలి అని మేము విశ్వసిస్తున్నాం.

రబీంద్ర నికేతన్ హై స్కూల్ హైదరాబాద్‌లోని అత్యంత వెనుకబడిన సమాజాల పిల్లలకు విద్య అందిస్తోంది. వీరిలో చాలా మందికి ప్రాథమిక విద్యా వనరులు కూడా పరిమితంగా ఉన్నాయి. కొత్త తరగతి గదుల ఏర్పాటు విద్యార్థులు మెరుగ్గా దృష్టి కేంద్రీకరించడానికి మరియు పాఠశాలలో మరింత ఉత్సాహంగా ఉండడానికి సహాయపడుతుందని భావిస్తున్నారు. సేవా సంస్థలు మరియు కార్పొరేట్ సంస్థలు కలిసి పనిచేస్తే విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడమే కాకుండా, నగరంలోని యువ విద్యార్థులకు ఆశ ప్రోత్సాహం అందించవచ్చని ఈ కార్యక్రమం స్పష్టం చేస్తోంది.

# ఎంపి ఈటలకు మొద్దు లచ్చిరెడ్డి కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధి కొరకు అత్యధికంగా నిధులు మంజూరు చేయించినందుకు గాను మాల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌కు తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. షామీర్‌పేటలోని వారి నివాసంలో ఎంపినికలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సహకరించినందుకు ఎంపి ఈటెల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపి, పలు కాలనీలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేసే విధంగా తగిన చ్యలు తీసుకోవాలని కోరానన్నారు. స్పందించిన ఎంపి అతి త్వరలోనే డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్దన్‌రావు, ఉపాధ్యక్షులు పవన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవిశంకర్, బిజెవైఎం నాయకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న 'అనన్యాభినయం' కూచిపూడి నృత్య ప్రదర్శన







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20 : తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో, యువ కూచిపూడి కళాకారిణి అనన్య సురపనేని సోలో కూచిపూడి నృత్య రూపక ప్రదర్శన 'అనన్యాభినయం' పేరిట రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. హనుమంతరావు, డా. రత్నశ్రీ , ప్రముఖ కూచిపూడి గురువు బి. సుధీర్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనన్య భారతీయ సంప్రదాయ కళల పట్ల మమకారంతో కూచిపూడి నృత్య రంగంలో తనదైన ముద్ర వేస్తోందని పేర్కొన్నారు . కుమారి అనన్య సురపనేని. కువైట్‌లో జన్మించినప్పటికీ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల మధ్య పెరిగిన అనన్య, ఏడేళ్ల వయసులోనే నాట్య ప్రయాణాన్ని ప్రారంభించిందని తెలిపారు. గురువు సింగారమణి వేదవల్లి చల్లా వద్ద ప్రాథమిక శిక్షణ పొందిన అనన్య శాస్త్రీయ నాట్యంలోని క్రమశిక్షణను, పవిత్రతను పుణికిపుచ్చుకుందన్నారు. భారత రాయబార కార్యాలయం వేదికపై సోలో కూచిపూడి ప్రదర్శన ఇచ్చిన ఏకైక యువ కళాకారిణిగా అనన్య అరుదైన గుర్తింపు పొందిందన్నారు . సభకు ముందు అనన్య సురపనేని తన అద్భుతమైన అభినయంతో కూచిపూడి నృత్య రీతులను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

### అరుదైన కళాకారుడికి అభినందనలు : సి.ఐ మహేష్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య అని వనస్థలి పురం సి.ఐ మహేష్‌గౌడ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శ నల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సి.ఐ మహేష్‌గౌడ్ ముగులయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా సి.ఐ ప్రశంసించారు.

# పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట జహంగీర్ నగర్ కాలనీలో ఉన్న మజీద్ ఈ ఫెర్దోస్ మజీద్ నందు బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఓవర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దాదాపు 250 మందికి నిత్యావసర వస్తువులు ఇవ్వడానికి ముందుకు వచ్చిన బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఫౌండర్ అంజద్ అభినంనీయులన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, కైసర్, ముక్తార్, హకాని, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ ఛత్రపతి హిల్స్ సింహగర్డ్ అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ఃరంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ లోని ఛత్రపతి హిల్స్ సింహగర్డ్ అపార్ట్‌మెంట్స్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఎత్తైన ప్రదేశంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి నివాసం పై భాగంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు, స్థానిక యువత భారీ ఎత్తున పాల్గొని పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, ఆర్‌ఎస్‌ఎస్ వక్త అప్పల ప్రసాద్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్‌చార్జ్ ఆలె భాస్కర్, జాతీయ నాయకులు కడగంచి రమేష్, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లెం రవీందర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కల్లెం నవజీవన్‌రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ ఎదుట అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ ఆందోళన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రూఫ్‌టాప్ హోర్డింగ్‌లకు అనుమతి కల్పించేలా నూతన అవుట్‌డోర్ అడ్వర్‌టైజ్‌మెంట్ పాలసీని తీసుకురావాలని తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. జీహెచ్‌ఎంసీలో మూడు పెద్ద యాడ్ ఏజెన్సీలు వ్యవస్థను శాసిస్తున్నాయని ఆరోపిస్తూ, శుక్రవారం లిబర్టీలోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఆందోళన సందర్భంగా జీహెచ్‌ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు నచ్చజెప్పడంతో ఆందోళనకారులు శాంతించి ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇఫ్తికార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో 1927 నుంచే అవుట్‌డోర్ హోర్డింగ్‌ల చరిత్ర ఉందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ భవనాలపై హోర్డింగ్‌లకు అనుమతి ఉన్నప్పటికీ, తమకు మాత్రం అనుమతి ఇవ్వకపోవడం సరికాదన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని నాయకులు విమర్శించారు. హోర్డింగ్ పరిశ్రమపై గుత్తాధిపత్యాన్ని ఆపి చిన్న ఏజెన్సీలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న నిరుద్యోగులు జీవనోపాధి కోసం ఏజెన్సీలు పెట్టుకుని ఈ రంగంలో పనిచేస్తున్నారని, మూడు పెద్ద ఏజెన్సీలు ఇష్టానుసరంగా వ్యవహరించడంతో చిన్న ఏజెన్సీలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చిన్న ఏజెన్సీలు జీవించే హక్కు లేదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జీవో నెం. 68ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం విస్మరించిందని రమేష్ ఆరోపించారు. మూడు ఏజెన్సీల లబ్ధి కోసం పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనాధారాన్ని నాశనం చేయవద్దని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందల ఏజెన్సీలను పరిగణలోకి తీసుకుని రూఫ్‌టాప్ హోర్డింగ్‌లకు అనుమతి ఇచ్చేలా చర్యలు చేపట్టాలని, తమ సమస్యలను విన్నవించుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొత్త అవుట్‌డోర్ అడ్వర్‌టైజ్‌మెంట్ పాలసీ ఖరారు చేసే ముందు తమ అసోసియేషన్‌తో సంప్రదింపులు జరపాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**
O.S. No. 416 of 2026
Between:-
1. Mrs.Kunapuli Rajyalaxmi, W/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 81 years,Occ Household
2. Mr K.V. Subrahmanyam, S/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 56 years,Occ Service
3. Mr K.V Ramana Moorthy, S/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 48 years,Occ Service, R/o H.No 13-3-595/A/7/2, Durga Nagar, Jiyaguida,Hyderabad.
.... Plaintiffs
And
1. The Tahsildar, Asif Nagar Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants
To,
All Concern
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma and the same is posted to 13-03-2026 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
**THOMAS JOSEPH LLOYD**
Advocates & Associates
COUNSEL FOR PLAINTIFFS
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.

# ఘనంగా భూపతి చంద్ర బహుమతి ప్రదానోత్సవ సభ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు కథానికాలలో రచయితలకు పరిశోధన, పరిశీలన ఉండాలని, అప్పుడు సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సహిత్య అకాడమీ, తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి మృణాళిని పేర్కొన్నారు. గురువారం అబిడ్స్, బొగ్గులకుంట లో తెలంగాణ కళా సారస్వత పరిషత్ లో "భూపతి చంద్ర " స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ - 2026 భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్. కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని, విశిష్ట అతిథిగా ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే శ్రీనివాస్, గౌరవ అతిథిగా ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ ఖదీర్ బాబు, ఆత్మీయ అతిథిగా సాంస్కృతిక ప్రతినిధి, సినీ దర్శకులు బి. నరసింగ రావు హాజరయ్యారు. భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ... నాకు పూర్వ కవులు రాసిన కథానికలు అంటే ఇష్టం. ఇంకా కన్యా శుల్కం రోజు చదువుతూనే ఉంటాను . అది చాలా మంది హాస్య రచన అంటారు. కానీ, అది అంతర్గతంగా ప్రవహిస్తున్న మహా వృక్షం లాంటిదన్నారు..కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 'భూపతి చంద్ర' కథ పోటీలు నిర్వహించడం, విజేతలకు బహుమతులు చేయడం తెలుగు సాహిత్యంలో కొత్త అనవాయతీ చేరిందన్నారు. మహమ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలి పే కథలు మరింతగా రావాలన్నారు. బి. నరసింగ రావు మాట్లాడుతూ రచయితల ఊహజనిత శక్తి కళలు , కథానికల సృష్టిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. సి ఎస్ రాంబాబు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కథానికల పోటీల విజేతలకు సన్మానంతో పాటు మెమొంటోల్లను అతిధులు అందజేశారు. భూపతి చంద్ర స్మారక కథానికల పోటీలో ఎంపికైౖ న కథానికలలో ప్రథమ బహుమతి సుంకోజ దేవేంద్ర చారి (అంతర్ధానం)కి, ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు (పులి నెత్తుటి ముగ్గు)కు, తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి (కన్నీటి వసంతం)కి అందజేశారు. ప్రోత్సాహక పురస్కారాలను డాక్టర్ ఎం. సుగుణ రావు (ఒక కొడుకు తీర్పు), చొక్కర తాతారావు ( ఇచ్చోటనే కద), మొయిద శ్రీనివాసరావు ( అంబటి తట్ట), ఉయ్యూరు అనసూయ ( రెండో కోణం), ఇంద్రగంటి మధుసూదనరావు ( కర్టెన్) లకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో , డా. రాజారెడ్డి, బిఎస్ రాములు, వనపట్ల సుబ్బయ్య , అమరవాది నీరజ , గౌరిశంకర్, డా . కిషోర్ ,హకీమ్ రమేష్, విజయకుమార్జి,విజయ , కోట్ల వెంకటేశ్వరరెడ్డి ,గరిపల్లి అశోక్ ప్రతిభావంతమైన బాల రచయితలు, కవులు మరియు కథాకథనకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు వేదకుమార్ వందన సమర్పణ చేసారు.

# ఖైరతాబాద్‌లో 13 వేల ప్రార్థన సమయాల క్యాలెండర్ల పంపిణీ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ పి. విజయ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ ప్రార్థన సమయాల టైం టేబుల్‌తో కూడిన 13 వేల క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మత సామరస్యాన్ని ప్రతిబింబిస్తూ, సమాజంలో ఐక్యతను మరింత బలపరిచింది. రంజాన్ మాసం ఇస్లాం మతస్తులకు ఆత్మశుద్ధి, సహనం, సేవా భావనకు ప్రతీకగా నిలుస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాల ద్వారా ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే ఈ పవిత్ర కాలంలో, ప్రార్థన సమయాలపై స్పష్టత కల్పించే క్యాలెండర్లు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ఈ ఉద్దేశంతోనే ఖైరతాబాద్ పరిధిలోని మసీదులు, కాలనీల్లో క్యాలెండర్ల పంపిణీ చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా పి. విజయ రెడ్డి మాట్లాడుతూ, అన్ని మతాల పట్ల గౌరవం, పరస్పర సహకారమే తమ ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. రంజాన్ మాసం శాంతి, సౌహార్దం, మానవత్వాన్ని చాటే గొప్ప సందర్భమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. అవసరమైన ప్రతి వర్గానికి సేవ చేయడమే పి.జె.ఆర్ ఫౌండేషన్ యొక్క నిరంతర కర్తవ్యమని స్పష్టం చేశారు క్యాలెండర్లు అందుకున్న ముస్లిం మైనార్టీ సోదరులు ఫౌండేషన్‌కు, చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్థనల సమయాలను సులభంగా తెలుసుకునేందుకు ఈ క్యాలెండర్లు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాలు కొనసాగాలని కోరుతూ, ఖైరతాబాద్‌లో మత సామరస్యానికి ఇది చక్కని ఉదాహరణగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.

## కొండాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ "ఈ" బ్లాక్‌లో ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధులు రూ.10 లక్షల అంచనాతో నిర్మించనున్న ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కమ్యూనిటీ హాల్ ద్వారా కాలనీ వాసులు చిన్న సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, పుట్టినరోజు వేడుకలు ఇతర కార్యక్రమాలు సౌకర్య వంతంగా నిర్వహించుకోవ చ్చని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాల తో, ఎలాంటి రాజీ లేకుండా అన్ని హంగులతో నిర్మించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, సంఘ సభ్యులకు ఎదుర య్యే సమస్య లను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని అన్నా రు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా సేవలందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, హఫీజ్పేట్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు గంప సత్యనారాయణ గుప్తా పల్లెల వీరేశం గుప్తా కందికొండ యాదగిరి గుప్తా తడుపునూరు రవీందర్ గుప్తా వి ప్రభు గుప్తా సత్య ప్రకాష్ గుప్తా లింగమూర్తి గుప్తా గోపాల్ గుప్త బుస మల్లేశం గుప్తా కైలాస వెంకటేశం గుప్తా పల్లెల వెంకటేశం గుప్తా వెంకటేశం గుప్తా రాములు గుప్తా సుధాకర్ గుప్తా మరియు శేర్లింగంపల్లి మండలం నుంచి అధ్యక్షుడైన ధార లక్ష్మయ్య గుప్తా మరియు మాజీ అధ్యక్షుడు గోలి రాజు గుప్త జనరల్ సెక్రటరీ పప్ప మల్లేష్ గుప్తా కోశాధికారి ఉప్పల భాస్కర్ గుప్త మరియు మా శెట్టి ప్రభాకర్ గుప్తా మారం వెంకట్ గుప్తా విశ్వేశ్వరరావు గుప్తా చిన్నం సత్యనారాయణ గుప్తా కిషోర్ కుమార్ గుప్తా ప్రవీణ్ కుమార్ గుప్తా సుధాకర్ గుప్తా కుమార్ గుప్తా వీరేశం గుప్తా వీరయ్య గుప్తా , ఆర్య వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ ఆసక్తికరం !!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలో ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తీవ్ర ప్రభావాన్ని చూపనుంది.స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికల్లోనూ, మున్సిపాలిటీ,కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ చూపిన హవా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముఖ్యంగా ముషీరాబాద్‌లో ప్రభావం చూపే అవకాశః ఉంది.రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాలు కార్పొరేటర్ల ఎన్నికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కార్యకర్తలు చురుకుగాపాల్గొన్నారు. ఇప్పటికీ కార్యకర్తలు క్రియాశీలకంగా ప్రభావాన్ని చూపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావడం, యువ రాజ్యసభ సభ్యుడిగా అనిల్‌కుమార్ యాదవ్ నియోజకవర్గంలో అభివృద్ధికార్యక్రమాల్లో అందుబాటులో ఉన్నారు.గత ఎన్నికల్లో బీజేపీకార్పొరేటర్ స్థానాలను సాధించి బీజేపీ బలంగా ఉంది నియోజకవర్గంలో. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ , యువనేత ముఠాజైసింహ నియోజకవర్గంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారు. బీఆర్ఎస్,బీజేపీ ముషీరాబాద్‌లో పాగా వేసి ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ముషీరాబాద్‌లో ఆ గాలి వీస్తుందో లేదా చూడాలని స్థానికులు ఆసక్తిగా చర్చించుకోవడం కన్పిస్తుంది. ముషీరాబాద్‌లో సగం డివిజన్లనైనా కాంగ్రెస్ హస్తగతం కావచ్చుననే మాట బలంగా నియోజకవర్గంలో విన్పిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈసారి బీజేపీ పై బలమైన పోటీ ఇచ్చి అన్ని డివిజన్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలని భావిస్తుంది!!,

## సామాజిక సేవే 'సురభి వారధి ధ్యేయం'

### -డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సామాజిక సేవే సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ధ్యేయ మని చైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రా వు అన్నారు. గురువారం సాయంత్రం ఆయ న, తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలువురు నిరాశ్రిత బాలలకు ఒక్క పూట అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికాకు చెందిన కే.శ్రీని వాస్ తల్లి కే.సత్యవతి సంస్మరణార్ధం, ఆయన అందజేసిన ఆర్థిక సహాయంతోఈ కార్యక్రమాన్ని నిర్వహించానని చెప్పారు. ఇందులో భాగంగా రాణిగంజ్ లోని ఫోరం ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ లో ఉంటున్న నిరాశ్రయు లైన 50 మంది పిల్లలకి భోజనాలు పెట్టడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరూ సురభి వారధి ఫౌండేష న్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమా లకు తమ వంతుగా విరాళం అందజేయా లని ఆయన కోరారు. దాతలు ఇచ్చిన విరాళాన్ని, వారి గుర్తుగా పేదలకు ఉపయోగ కరమైన కార్యక్రమాలకు తాము వినియోగి స్తున్నట్లు ఆయన చెప్పారు. అనాధ పిల్లలకి, వృధాశ్రమాలకి, మానసిక, శారీరక దివ్యాంగు లకు, వైద్య చికిత్సకు సరైన సదుపాయం లేని వారికి, పేద విద్యార్థులు చదువుకోవడానికి పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని దీనికి దాతలు తమకు ఆర్థిక చేయూతనివ్వాలని డాక్టర్ ఎంబీఆర్ కామే శ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురు సత్కారం

సంగీత దర్శకుడు పారుపల్లి సత్యనారాయణకు గురుసత్కారం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది.పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సారంగి మ్యూజిక్ అకాడమీ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.లంక లక్ష్మీనారాయణ,డా.కేవీ కృష్ణకుమారి,డా.ఓలేటి పార్వతీశం,జి.వసుంధర, కుసుమ భోగరాజు,కోటశంకరరావు -అతిథులుగా హాజరయ్యారు.రేడియో జాకీ ఆర్‌జే దీనబాంధవ పాల్గొన్నారు.సుప్రియా చక్రవర్తి శిష్యబృందం సంగీత కార్యక్రమం సుమధురంగా సుస్వరాల రాగమంజరిగా సాగింది.కే.శ్రీనివా సాచార్య-వయోలిన్,డి.కైలాశ్ తబలా వాద్యసహకారాన్ని అందించారు.సారంగి మ్యూజిక్‌అకాడమీ అధ్యక్షురాలు కే.సుప్రియా చక్రవర్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## 'ఉద్యమకారుల సంక్షేనాకి ప్రభుత్వం ఓ కమిటీని వేయాలి'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల సంక్షేమానికి తగిన ప్రణాళికను రూపొంది ముందుకు రావాలని ఆయన కోరారు.వెంటనే ఓ కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.నిరంతర ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం స్పందించిందని తుమ్మల పేర్కొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లో వైశ్యరాజు జ్యుయలర్స్‌ను ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి





హైదరాబాద్ మేజర్‌న్యూస్: దిల్‌సుఖ్‌నగర్‌లో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ ప్రారంభోత్సవానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి వారు విచ్చేసిన సందర్భంగా జ్యూయలర్స్ యాజమాన్యం స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ ఆచారాలు, వేద మంత్రోచ్చారణలతో ఈకార్యక్రమం ప్రారంభమైంది. ఇది ఆధ్యాత్మికంగా ఉత్తేజరకరమైన వాతావరణాన్ని సృష్టించింది. జ్ఞానం, శ్రేయస్సు, శుభ ప్రారంభాలకు ప్రతీకగా ఆయన ఉత్సవ దీపాన్ని (జ్యోతి ప్రజ్వలన) వెలిగించారు. ఈసందర్భంగా స్వామివారు మాట్లాడుతూ నైతిక వ్యాపార పద్ధతులు, భక్తి, సమాజానికి సేవయొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిర్వహణ, సిబ్బందిని ఆయన ఆశీర్వదిస్తూ వారికి విజయం, కష్టమర్ల సద్భావననను కోరుకుంటున్నారు. స్వామివారు వారి యొక్క విలువైన సమయాన్ని కేటాయించి మా సంస్థను ఆశీర్వదించినందుకు ఆయన పవిత్రతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రేయోభిలాషులు, సమాజంలోని ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గీతంలో డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ స్మారకోపన్యాసం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్లో శుక్రవారం డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 132వ జయంతిని పురస్కరించుకుని స్మారకోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన అవార్డును స్వీకరించిన ఐఐటీ హైదరాబాద్ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జి. నరహరి శాస్త్రి స్మారకోపన్యాసం చేశారు. భారతదేశ జాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సాంకేతికత, పరిశోధనల కీలక పాత్రను ఆయన తన ప్రసంగంలో వివరించారు. పారిశ్రామిక విప్లవానంతరం సాంకేతిక పురోగతిని స్వీకరించిన దేశాలు వేగవంతమైన వృద్ధిని సాధించాయని చెప్పారు. భారత్ ప్రాథమిక, అనువర్తిత శాస్త్రాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశ జీడీపీలో పరిశోధన, అభివృద్ధికి వెచ్చిస్తున్న వ్యయం తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ఆవిష్కరణలు మరియు శాస్త్రీయ పరిశోధనల్లో కొత్త పెట్టుబడులు పెరగాలని పిలుపునిచ్చారు. యువత ఆవిష్కరణ, వ్యవస్థాపకత వైపు అడుగులు వేయాలని, కనీసం 20 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. భారతీయ దార్శనిక శాస్త్రవేత్తల సేవల నుంచి ప్రేరణ పొందాలని, అర్థవంత మైన ప్రశ్నలు వేయడం, శాస్త్రీయ ప్రయోగాలు, సామాజిక ప్రయోజనాల కోసం జ్ఞాన వినియోగం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, నాయకత్వ దృక్పథంతో ఆలోచించి జాతి పురోగతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ విశిష్ట ఆచార్యుడు, డీఎస్‌టీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ అతిథిని స్వాగతించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రెజా, అధ్యాపకులు, విభాగాధిపతులు పాల్గొన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం వందన సమర్పణ చేశారు. భారతీయ విద్యాభవన్ డిగ్రీ కళాశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## గ్లెనెగల్స్ హాస్పిటల్స్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో కీలక మైలురాయి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫోర్టిస్ హెల్త్ కేర్ నెట్‌వర్క్‌లో భాగమైన గ్లెనిగల్స్ హాస్పిటల్, లక్డీ-కా-పుల్, హైదరాబాద్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ రంగంలో మరో విశేష విజయాన్ని నమోదు చేసింది. గత 15 ఏళ్లలో ఈ కేంద్రం 1,500కు పైగా విజయవంతమైన లివర్ ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించి, 95 శాతానికి పైగా సర్వైవల్ రేటు సాధించింది. ఈ ఫలితాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకు సరితూగేలా ఉన్నాయి.ప్రఖ్యాత లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, హెపాటో-ప్యాంక్రియాటో-బిలియరీ విభాగాధిపతి డా. విశాల్ కె. చోరాసియా నేతృత్వంలోని బహుశాఖ వైద్య బృందం ఈ విజయానికి కారణం. డా. విశాల్ ఇప్పటివరకు 2,500కు పైగా లివర్ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు నిర్వహించారు. వయోజన లివింగ్ లివర్ డోనర్ల కోసం ప్యూర్ లాప్రోస్కోపిక్ డోనర్ హెపటెక్టమీ విధానాన్ని ప్రవేశపెట్టడం ఆసుపత్రి తాజా మైలురాయి. ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానం ద్వారా నొప్పి తక్కువగా ఉండటం, గాయాల మచ్చలు కనిపించకపోవడం, త్వరగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయి. అలాగే, పిల్లల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ ద్వారా బిలియరీ ఎట్రేసియా వంటి క్లిష్ట కాలేయ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు కొత్త జీవితం అందుతోంది. ఆధునిక మౌలిక సదుపాయాలతో గ్లెనెగల్స్ హాస్పిటల్స్ లక్డీ-కా-పుల్, తెలుగు రాష్ట్రాల రోగులకు ఒక విశ్వసనీయ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా నిలుస్తోంది.

### రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన సిరిపురం యాదయ్యకు ఘన నివాళి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం కోసం అసెంబ్లీ ముట్టడి కార్య క్రమంలో పెట్రోల్ పోసుకొని ప్రాణం త్యాగం చేసిన సిరి పురం యాదయ్య వర్ధంతి సం దర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్ చౌరస్తా వద్ద ఉన్నటువంటి సిరిపురం యాదయ్య విగ్రహానికి రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారులు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు జెనిగె విష్ణువర్ధన్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమ నాయకులు కొంతం యాదిరెడ్డి , గోర స్వామి సుందర్ గౌడ్, కారింగుల నరేందర్ గౌడ్, జానకి రెడ్డి, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని యాదయ్య విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది.

### తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తున్న డా. అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహ ఏర్పాటు పనుల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి కూడలిలో తన స్వంత ఖర్చుతో ఏర్పాటుచేయనున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు పనులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో నిరంతరం స్ఫూర్తిని రేకెత్తించేలా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, వారి ఆదర్శాలను పాటించేలా తన వంతు కృషి చేస్తున్నానని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంఘాల నేత జి. చంద్రశేఖర్, బి.ఆర్.ఎస్. సమన్వయకర్త రాజా సుందర్, నాయకులు పాల్గొన్నారు.

### మహానటి విజయనిర్మల జయంతి వేళ ఆత్మీయ నివాళులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించిన ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల జన్మదినోత్సవం సందర్భంగా నగరంలోని విజయకృష్ణ నిలయం, నానక్‌రామ్‌గూడలో స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో నరేష్ పవిత్ర తో కలిసి మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య విజయనిర్మల విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లు అర్పించారు. విజయనిర్మల నటన, దర్శకత్వ ప్రతిభ తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిందని, ఆమె స్ఫూర్తి కొత్త తరాలకు మార్గదర్శకమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

### అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణుల ఐకమత్యం, శాంతి కోసం అజ్మీర్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు నింపాలని, అల్లాహ్ కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి రంజాన్ మాసంలో జరిగే ప్రార్ధన సమయాల టైం టేబుల్ యొక్క 13 వేల క్యాలెండర్లను ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీస్ లకు అందజేశారు. హైదరాబాద్ / మేజర్ న్యూస్

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభంకానున్న మెడికవర్ హాస్పిటల్

- ప్రారంభానికి ముందే అత్యవసర సేవల్లో పూర్తి సిద్ధత
- ఎయిర్ అంబులెన్స్ భాగస్వామ్యంతో సమగ్ర క్రిటికల్ కేర్ ట్రాన్స్‌ఫర్ నెట్‌వర్క్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఎప్పుడూ ముందుగా తెలియజేయవు. అలాంటి వేళల్లో కుటుంబాలకు అవసరమయ్యేది ఒక్కటే---సమయానికి, సరైన చికిత్సకు చేరుకుంటామన్న నమ్మకం. ఈ నమ్మకాన్ని ముందుగానే కల్పించాలనే ఉద్దేశంతో, హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో ప్రారంభంకానున్న మెడికవర్ హాస్పిటల్స్ అధికారిక ప్రారంభానికి ముందే అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసింది. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో రోగుల అత్యవసర రవాణా మరియు సమన్వయ సేవల కోసం ఎవర్ గ్రీన్ హెల్త్ కేర్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఆసుపత్రి తలుపులు తెరవకముందే... సేవలు సిద్ధం ఆసుపత్రి ప్రారంభమైన తొలి రోజునుంచే అత్యవసర పరిస్థితులను సమర్థంగా నిర్వహించే పూర్తి వ్యవస్థ సిద్ధంగా ఉండాలనే దృఢ సంకల్పంతో ఈ భాగస్వామ్యం చేపట్టబడింది. **ఈ సహకారంతో అందుబాటులోకి రానున్న సేవలు:** అత్యవసర సందర్భాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు రాష్ట్రాల మధ్య క్రిటికల్ కేర్ ట్రాన్స్‌ఫర్లు క్లిష్టమైన చికిత్స అవసరమైన సందర్భాల్లో అంతర్జాతీయ రోగుల రవాణా ప్రతి దశలో వైద్యుల పర్యవేక్షణతో, ఆసుపత్రుల మధ్య సమన్వయంతో రోగి చికిత్సలో ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది.

ప్రతి నిమిషం విలువైనదే ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, తీవ్రమైన గాయాలు, అవయవ వైఫల్యం వంటి పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. సరైన సమయంలో సరైన ఆసుపత్రికి రోగిని చేర్చడం చాలా సందర్భాల్లో ప్రాణాలను కాపాడే నిర్ణయంగా మారుతుంది. ఈ అవసరాన్ని గుర్తించి, మెడికవర్ అత్యవసర సేవలను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా---సంఘటన చోటు నుంచే ప్రారంభమయ్యేలా రూపకల్పన చేసింది. ఈ సందర్భంగా డా. నయన్ శ్రీరాముల, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, "అత్యవసర వైద్యం ఆసుపత్రి గుమ్మం వద్ద ప్రారంభం కాదు. సహాయం కోరిన క్షణం నుంచే అది మొదలవుతుంది. సమర్థవంతమైన ఎయిర్ అంబులెన్స్ సేవలు, వేగవంతమైన క్లినికల్ సమన్వయం రోగిని సరైన సమయంలో సరైన చికిత్సకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నమ్మకాన్ని నిర్మించే ముందడుగు ఈ భాగస్వామ్యాన్ని మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ దేగ్లోర్కర్ ముందుండి సమన్వయం చేశారు. ఆసుపత్రి ప్రారంభానికి ముందే బలమైన అత్యవసర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, మెడికవర్ కేవలం ఒక ఆసుపత్రిని కాదు---సంపూర్ణమైన, నమ్మదగిన వైద్య సేవల వ్యవస్థను నిర్మిస్తోంది. రోగుల భద్రత, వేగవంతమైన స్పందన, సమర్థ వైద్య సమన్వయం---ఇవే మెడికవర్ తత్వం. ఎందుకంటే అత్యవసర సమయంలో సిద్ధంగా ఉండటమే నిజమైన సంరక్షణ

# మహిళల పెల్విక్ ఆరోగ్యానికి 'సఖి' క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్: మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళల పెల్విక్ ఆరోగ్య సమస్యలకు గౌప్యతతో కూడిన నిపుణుల వైద్యం అందించేందుకు అపోలో ఆసుపత్రి జూబ్లీహిల్స్ లో 'సఖి' పేరుతో ప్రత్యేక యూరోగైనకాలజీ క్లినిక్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ యూరోగైనకాలజీ దినోత్సవం సందర్భంగా ఈ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మూత్ర,మల నియంత్రణ సమస్యలు,తరచూ మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, గర్భాశయ భాగం జారిపోవడం (ప్రోలాప్స్),పెల్విక్ నొప్పులు, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఇబ్బందులు వంటి సమస్యలను చాలామంది మహిళలు వయసు ప్రభావం లేదా ప్రసవానంతర సహజ పరిణామంగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారని నిపుణులు తెలిపారు. దీంతో



సమస్యలు తీవ్రమై శారీరకంతో పాటు మానసిక ఒత్తిడికి కూడా దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ 'సఖి' క్లినిక్‌కు సీనియర్ యూరోగైనకాలజిస్టులు డా. నిర్మల పాపల్కర్, డా. శ్రీజ గుర్రాల నేతృత్వం వహిస్తున్నారు. మహిళల గోప్యతకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూ, పూర్తిగా మహిళా సిబ్బందితో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే ఫోన్ ద్వారా వైద్య సలహాలు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల సీఈఓ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, ఇది సామూహిక ప్రచార కార్యక్రమం కాదని, ప్రత్యేక వైద్య సహాయం అవసరమైన మహిళలకు నమ్మకంతో కూడిన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ క్లినిక్‌ను ప్రారంభించామని తెలిపారు. అవగాహనతో పాటు సమగ్ర చికిత్సను ఒకే చోట అందించడమే 'సఖి' ఉద్దేశమన్నారు. మహిళలు మౌనంగా బాధపడకుండా ముందుకు వచ్చి వైద్య సలహా తీసుకుని తమ ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందాలని ఆసుపత్రి యాజమాన్యం పిలుపునిచ్చింది

# పిఎన్‌బి మెట్‌లైఫ్ కొత్త బ్రాండ్ ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్

pnb MetLife
LIFE INSURANCE

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన పిఎన్?బి మెట్?లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (పిఎన్?బి మెట్?లైఫ్), తన కొత్త బ్రాండ్ పొజిషనింగ్ 'ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్' ని ప్రారంభించింది. అంతర్జాతీయ క్రికెట్ సూపర్?స్టార్ స్మృతి మం ధానా ఈ పాలుపంచుకునే ఈ ప్రచార కార్యక్రమం, బీమా ఆవశ్యకత, జీవితంలో ప్రతి దశలోనూ ఆర్థికంగా ప్రణాళికాబద్ధంగా వుండడం అనే అంశాల గురించి అందరూ మాట్లాడుకునేలా చేయడానికి ఉద్దేశించింది. జీవిత బీమాలో భారతదేశం ఇంకా 91 శాతం లోటుని ఎదుర్కొంటూనే వుంది, అంటే కుటుంబాలకి ఆర్థిక రక్షణగా అవసరమైన ప్రతి రూ 100లకి కేవలం రూ 9 మాత్రమే కవర్1 అవుతున్నాయి. అదే సమయంలో, 2036 నాటికి దేశంలో వృద్ధుల జనాభా (60 ఏళ్ళు, అంతకు మించి) 230 మిలియన్లకి చేరుతుందని అంచనా, అంటే మొత్తం జనాభాలో2 అది 15 శాతం అవుతుంది. జీవితం, ఆర్థిక రక్షణల పట్ల పిఎన్?బి మెట్?లైఫ్ సమగ్ర వైఖరిని 'ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్' ప్రతిఫలిస్తుంది, భారతీయులు వారి ఆర్థిక భవిష్యత్తు పట్ల స్పష్టతని, విశ్వాసాన్ని పెంచుకునేలా ప్రోత్సహిస్తుంది. జీవితంలో కీలకమైన దశలైన – పదవీవిరమణ ప్రణాళిక, పిల్లల చదువు, వివిధ రకాల ఆర్థిక లక్ష్యాలకి దీర్ఘకాలిక పొదుపులపై అది దృష్టిపెడుతుంది.??? సౌరభ్ లోహ్తియా, చీఫ్ మార్కెటింగ్, కమ్యూనికేషన్ ఆఫీసర్, పిఎన్?బి మెట్?లైఫ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలాపు అవకాశాలకి తగినట్టు ఆర్థిక సంసిద్ధతని జాగ్రత్తగా తీర్చిదిద్దుకున్నట్టయితే ప్రత్యేకమైన స్వేచ్ఛా భావన కలుగుతుంది. ఆర్థికంగా సన్నద్ధంగా వున్నట్టయితే ప్రజలు వారికి నిజంగా ముఖ్యమైన వాటిమీద దృష్టిపెట్టుకోవచ్చని ఈ ప్రచార కార్యమం ద్వారా మేం చెప్పదల్చుకున్నాం. "ఆర్థిక ఎదుగుదల, భద్రతలని సాధించవచ్చు - ఆర్థిక ప్రణాళికల్ని సులభతరం చేసుకోడానికి దోహదప డడం, ప్రతి భవిష్యత్తు మైలురాయినీ ఏదోదానికి ఎదురుచూ డాల్సిందిగా మార్చడం ద్వారా పిఎన్?బి మెట్?లైఫ్ భారతీయులకి దన్నుగా నిలవదల్చుకుంది". మిలీయల్స్, ఇంకా పిన్నవయసు బృందాలకి ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడంలో సాయపడ్డానికి ఈ ప్రచార కార్యక్రమంలో పిఎన్?బి మెట్?లైఫ్, స్మృతి మంధానాతో భాగస్వామ్యం కూడింది. పిఎన్?బి మెట్?లైఫ్ బ్రాండ్ అంబాసిడర్ అయిన స్మృతి మంధానా ఈ ప్రచారక్రామం గురించి మాట్లాడుతూ "ఒక క్రికెటర్ గా మేం ప్రతి మ్యాచ్ కి ముందు, పిచ్ ని అధ్యనయం చేస్తాం, మా ప్రత్యర్థిని అర్థం చేసుకుంటాం, పరిస్థితిని అంచనా వేసుకుంటాం. జీవితం కూడా అదే విధంగా సాగుతుంది; ప్రతి లక్ష్యం లేదా పరిస్థితికి సిద్ధంగా వుండడం చాలా అవసరం, ఆర్థిక సన్నద్ధత వుండడం ఇందులో కీలకపాత్ర పోషిస్తుంది. మనం పెద్ద కలల్ని సాధించడంలో, కుటుంబాన్ని ప్రారంభించడంలో, ఇల్లు కొనుగోలు చేయడంలో లేదా సౌకర్యవంతమైన పదవీవిరమణ కోసం ప్రణాళిక వేసుకోవడంలో, ఇలా జీవితంలో ప్రతి దశలోనూ బలమైన పునాది నిర్మించుకోడానికి జీవిత బీమా దోహదం చేస్తుంది" అన్నారు. ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్ కార్యక్రమం టెలివిజన్లోనూ, యూట్యూబ్, మెటా వేదికలమీద, ఓవర్-ది-టాప్ (ఒటిటి), గూగుల్ డిస్?ప్లే ల్లో కనిపించడం తోపాటు, ఎక్కువమంది చూడగలిగే బహిరంగ ప్రాంతాల్లోనూ ప్రదర్శితమవుతుంది.

## తల్లి ఆశీర్వాదం తీసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి. నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తన మాతృమూర్తి ఆశీర్వాదం స్వీకరించడంతో హృద్యంగా ఆరంభమైంది. తల్లిగారు ప్రేమతో తలపై చేయి వేసి, "నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిలవాలి. ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలి," అంటూ భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా వారణాసి పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన ఎమ్మెల్యేను ఈరోజు ఉదయం పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాజా మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజా ప్రాతినిధ్యాన్ని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఆయన కృషి మరింత వేగం అందుకోవాలని ఆకాంక్షించారు.

## హైదర్ నగర్ చెరువు సమస్యపై ఆరోపణలు

### 'గుర్రపు డెక్క తొలగింపు పేరుతో డ్రామా'



కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైదర్ నగర్ చెరువులో విస్తరించిన గుర్రపు డెక్క కారణంగా దోమల పెరుగుదల తీవ్రంగా మారిందని, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం నెలకొన్న నేపథ్యంలో సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది సిందం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధి అయిన స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నిర్లక్ష్య వైఖరిని ప్రజల పక్షాన ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అంశం వైరల్ కావడంతో ఎమ్మెల్యే హుటాహుటిన చెరువు వద్దకు వచ్చి గుర్రపు డెక్క తొలగింపునకు యంత్రాలు ప్రవేశపెట్టారని అన్నారు. అయితే, యంత్రాలు కేవలం ఒక్కరోజే పనిచేసి వెళ్లిపోయాయని, కనీసం ఐదు శాతం కూడా గుర్రపు డెక్క తొలగింపు జరగలేదని ఆరోపించారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేసిన తాత్కాలిక చర్య మాత్రమేనని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత వంటి కీలక అంశాలపై ఇలాంటి చర్యలు బాధాకరమని ఖండించారు.

## ప్లాస్టిక్ నిషేధం - క్లాత్ బ్యాగ్స్ వినియోగం అవసరం

### ఎమ్మెల్సీ భోగ్గవరపు దయానంద్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌కు బదులుగా క్లాత్ బ్యాగ్స్ ఉపయోగించాలని ఎమ్మెల్సీ భోగ్గవరపు దయానంద్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ అన్నెం కోటి రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా భూమిని, ప్రకృతిని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లాత్ బ్యాగ్స్‌ను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ డా. బి. విజయ్ రంగా,మల్లేశం , దుర్గ భవాని (పత్రిక ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు.

# ట్రై కార్పొరేషన్‌లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో కార్మికులు సహకరించాలి

● ట్రై కార్పొరేషన్ ల కమిషనర్లు ● పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కార్మికులతో ప్రత్యేక సమావేశం ● స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలను ఓపిగ్గా విన్న కమిషనర్‌లు ● కార్మికుల ఉద్యోగ భద్రతకు కమిషనర్ల హామీ ● ప్రమాద బీమా సౌకర్యం వర్తించేదుకు నిర్ణయం ● రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని కమిషనర్ లకు కార్మికుల హామీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ సైబరాబాద్ మల్కాజిగిరి కార్పొరేషన్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పూర్తి సహకారం అందించాలని ట్రై కార్పొరేషన్ల కమిషనర్ లు ఆర్ వి కర్ణన్, జి సృజన, టి వినయ్ కృష్ణారెడ్డిలు సంయుక్తంగా కోరారు.శుక్రవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ లో స్వచ్ఛ ఆటోల డ్రైవర్లు , కార్మికులతో ట్రై కార్పొరేషన్ ల కమిషనర్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.స్వచ్ఛ ఆటో టిప్పర్ పారిశుద్ధ్య కార్మికులు సమస్యలను, విజ్ఞప్తుల ను ఓపిగ్గా విన్నారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ , సైబరాబాద్ , మల్కాజ్ గిరి కార్పొరేషన్ ల కమిషనర్ లు ఆర్ వి కర్ణన్, జి సృజన, టి వినయ్ కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ...క్యూర్ పరిధిలోని ట్రై కార్పొరేషన్ లలో సానిటేషన్ ను మరింత మెరుగుపరచాలని ఇటివలే స్పష్టం చేశారని అన్నారు. రోడ్లకు ఇరువైపుల, కాలనీలలో చెత్త కనిపించకూడదు అని ఆదేశించారని చెప్పారు. స్వచ్ఛ ఆటో కార్మికుల సహకారం లేకుండా ఇది సాధ్యం కాదనీ కమిషనర్ లు పేర్కొన్నారు.క్యూర్ పరిధిలోని ట్రై కార్పొరేషన్ పరిధిలో త్వరలో అమలు చేయనున్న 100 రోజుల కార్యచరణలో ప్రణాళిక అమలులో కూడా సానిటేషన్ కు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు.సానిటేషన్ పై ఫోకస్ చేయాలంటే ప్రైమరీ కనెక్షన్ పై ఫోకస్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రైమరీ కలెక్షన్ పై ఫోకస్ చేయాలంటే స్వచ్ఛ ఆటో లపై ఫోకస్ చేయాలన్నారు. 100 రోజుల కార్యచరణ అమలుకు స్వచ్ఛ ఆటో కార్మికులు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ కోరారు.స్వచ్ఛ ఆటో కు కేటాయించిన ఏరియాలో రోజూ రెగ్యులర్ గా ప్రతి ఒక్క ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.లిస్వచ్ఛ ఆటో ల ద్వారా ప్రత్యేకించిన ఏరియాలో 100 శాతం ఇండ్ల నుంచి చెత్త సేకరణ జరిగేలాలి లికార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్లు తెలిపారు. ఆర్టీవో అధికారుల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా వీరు చూస్తారని చెప్పారు. చెత్త అన్ లోడింగ్ సమయంలో వెయిటింగ్ పీరియడ్ ను తగ్గిస్తామని స్పష్టం చేశారు. అనవసర వెయిటింగ్ లేకుండా చూసేందుకు అవసరమైన చోట ఇంటర్మీడియట్ పోర్టబుల్ ట్రాన్స్ఫర్ పాయింట్లను ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగా విలీనమైన పుర పాలికల్లో మ్యాపింగ్ పూర్తి చేసి ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తామన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేసియా చెల్లిస్తామన్నారు. ఉద్యోగ భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏదేని కారణంతో స్వచ్ఛ ఆటో కార్మికులు విధులకు హాజరు కాలేని పక్షంలో తమ రాఖీూ లకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. తద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులు ట్రై కార్పొరేషన్లను పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ క్యూర్ ఏరియాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. సమావేశం చివరలో రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని కమిషనర్ లకు కార్మికులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సానిటేషన్ అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, రవి కిరణ్ యాదగిరిరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ లు పాల్గొన్నారు.

## బాగ్‌లింగంపల్లిలోగల సివిల్ సప్లయ్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేద ప్రజలుకూడా సన్న బియ్యంతో సమానంగా సన్న బియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాలద్వారా సన్న బియ్యంను సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి,ఎక్స్ అఫిషియో కమీషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోగల సివిల్ సప్లయ్ గోదాంను కమీషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు రెండు గంటలపాటు గోదాంలో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాధృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం,తేమ శాతంవంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకతకోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్–అవుట్ వర్డ్ వివరాలు,రవాణా రికార్డులను కమీషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్,అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌ఛార్జీలు గోపాలకృష్ణ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా త్రివేణి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : నగరంలోని పీవీఆర్ గార్డెన్స్ వేదికగా త్రివేణి విద్యాసంస్థల వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం 'ఫన్ ఫెస్ట్' అత్యంత వైభవంగా నిర్వహించబడింది. నర్సరీ నుండి తొమ్మిదో తరగతి వరకు ఉన్న విద్యార్థులు రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల మధ్య, తమ కళా ప్రతిభను ప్రదర్శిస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హెచ్ ఆర్, మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణులు వంగీపురపు రవికుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే మానసిక దృఢత్వం, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. త్రివేణి విద్యాసంస్థలు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని భవిష్యత్ భారత విజేతలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం సంస్థల సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ ( సి ఎస్ ఓ ) సుబ్బారావు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా త్రివేణి విద్యాసంస్థలు అందిస్తున్న శిక్షణ వల్ల చిన్నారి నర్సరీ నుండి పదవ తరగతికి వచ్చేసరికి బాధ్యతాయుతమైన పౌరుడిగా, సంపూర్ణ వ్యక్తిగా ఎదగగలడని తెలిపారు. ఈ ఫన్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేశాయి. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థ సి.ఆర్.ఓ వెంకట్రావు, ప్రిన్సిపాల్ శివకీర్తన, వైస్ ప్రిన్సిపాల్ నళిని, ఉపాధ్యాయ బృందం, అలాగే పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ సమేత కోదండరామ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టకు వడ్డేపల్లికి ఆహ్వానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ పునర్నిర్మాణానికి సహకరించి, అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు జి. సంజీవరెడ్డి, చలపతిరావు, ఆస్కానీ వెంకటస్వామి సాగర్, సిహెచ్. అనిల్ రావు, ఆర్కే దయాసాగర్, జి. నరసింహారెడ్డి, సిహెచ్. ధర్మారావు, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులకు, అలాగే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నామని తెలిపారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు వారికి ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు.

## ప్రభుత్వ టెక్స్ట్‌బుక్స్ వర్కర్స్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవన ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన తరపున సెక్రెటరి జనరల్ మీసాల సైదులు,జనరల్ సెక్రెటరి మోహన్‌రావు,సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు గురువారం ఖైరతాబాద్ మింట్ కంపౌండ్‌లోగల తెలంగాణ ప్రభుత్వ టెక్స్ట్‌బుక్స్ వర్కర్స్ ఏస్సీ,ఏస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు, రాష్ట్ర కార్యదర్శి దుప్పాడ అప్పలరాజు,రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్‌కుమార్,ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు తల్లారి సునీల్‌కుమార్,పంజాగుట్ట స్టాచ్యూ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22వ తేదిన బ్రహ్మకుమారి రాజయోగ కేంద్రం మెహిదీపట్నం బ్రాంచ్ ప్రాంగణంలో సీనియర్ సిటీజన్స్ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ చౌరస్తా ఎస్.బి.ఐ. కాలనీలోగల బ్రహ్మకుమారి రాజయోగ మెహిదీపట్నం బ్రాంచ్ హార్మోని హౌజ్ ప్రాంగణంలో ఈనెల 22వ తేదిన సాయంత్రం 6.00 గంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకు సీనియర్ సిటిజన్స్‌లకు "సంఘం" ప్రైడ్ లైవ్ విత్ డిగ్నిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ ఇన్‌ఛార్జీ బెల్లంకొండ మాధవి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బి.కె. రామకృష్ణగారు పాల్గొంటున్నట్లు, ఆయన ప్రత్యేకతలు సీనియర్ సిటీజన్స్‌లకు స్ట్రాటేజిక్ అడ్వయిజర్,మేనేజ్‌మెంట్ కోచ్,గత 35 ఏళ్లుగా ప్రాక్టిసింగ్ అండ్ మెన్‌టోరింగ్ రాజయోగ మెడిటేషన్‌ను నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్స్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

## ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ లోని శ్రీ మంకీస్ సమీపంలో అడపా గణేష్, కొమ్ము పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాంశీ ఫుడ్ కోర్ట్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజన ప్రియులకు సరికొత్త రుచులను అందజేస్తూ ప్రాంశీ ఫుడ్ కోర్ట్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు చంద్రగిరి సతీష్, అజయ్, సాంబశివా రెడ్డి, దశరథ్, స్వామి, చంద్రయ్య, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, రమ్మీ గౌడ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అప్రమత్తతతో తప్పిన ముప్పు : డాక్టర్ కోట నీలిమ






అమీర్‌పేట,మేజర్ న్యూస్: నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన అమీర్‌పేట మైత్రీవనంలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ ఇన్-చార్జ్ డాక్టర్ కోట నీలిమ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్ వంటి రద్దీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు తనిఖీలు చేపడుతూ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది స్పందించి 50 మందికి పైగా విద్యార్థులను సురక్షితంగా రక్షించడాన్ని ఆమె అభినందించారు.మరోవైపు నగరంలో ప్రమాదాల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలను కోట నీలిమ తీవ్రంగా ఖండించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అగ్ని ప్రమాద నివారణ చర్యలను ఎందుకు విస్మరించారని ఆమె ప్రశ్నించారు.బాధితులకు ధైర్యం చెప్పాల్సింది పోయి,ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడం తలసానికి తగదన్నారు.ఇప్పటికైనా ఇలాంటి పద్ధతులు మానుకోవాలని ఆమె హితవు పలికారు. సకాలంలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఫైర్ సేఫ్టీ అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.?ఘటనా స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..బిల్డింగ్‌లోని కేబుల్ ప్యానెల్స్ తగలబడటం వల్ల ఈ ప్రమాదం సంభవించిందన్నారు.దీనివల్ల భారీగా పొగ వ్యాపించిందని వివరించారు. ప్రమాద సమయంలో నాలుగో అంతస్తులో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నారని, వారంతా భయంతో బాల్కనీలోకి వచ్చారని తెలిపారు.ఫైర్,హైడ్రా సిబ్బంది సమన్వయంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి, నిచ్చెనల సహాయంతో విద్యార్థులందరినీ సురక్షితంగా కిందకు దించగలిగామని ఆయన వెల్లడించారు.బిల్డింగ్ నిర్వహణలో లోపాలను ఎత్తిచూపుతూ..బాల్కనీల్లో పాత సామాన్లు ఉంచడం వల్ల రక్షణ చర్యలకు ఆటంకం కలిగిందన్నారు.సరైన ఫైర్ ఎగ్జిట్ మార్గాలు కూడా లేవని రంగనాథ్ అసహనం వ్యక్తం చేశారు.వచ్చే నెల నుంచి నగరంలోని కోచింగ్ సెంటర్లు,వాణిజ్య సముదాయాల్లో అగ్నిమాపక భద్రతా నిబంధనలపై కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.నిర్వాహకులు నిబంధనలు పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో....

# వైభవంగా సాయినాథ, మార్కండేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో ని రాజీవ్ గృహకల్పలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో శ్రీ షిర్డీ సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రాంత అభివృద్ధికి దైవ అనుగ్రహం లభించాలని సంకల్పంతో శేరిలింగంపల్లి తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తమ సొంత ఖర్చుల తో నిర్మించిన ఆలయాన్ని ప్రారంభించారు.మూడు రోజులుగా కొనసాగిన ఈ మహోత్సవంలో భాగంగా వేద పండితులు యజ్ఞశాలలో మంత్రోచ్ఛారణల మధ్య హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం మరియు ఉపాలయాల గోపురాలపై కలశ ప్రతిష్ఠ చేపట్టారు. దేవతల పాదాల వద్ద బీజాక్షర బంగారు యంత్రాలను ప్రతిష్టించిన, విగ్రహాలు పీఠంపై ప్రతిష్ఠిం చారు. వేద పండితులు కలశాభిషేకం ద్వారా దేవతలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహిం చారు.విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం ఆలయాన్ని సుందరంగా అలంకరి ంచి భక్తులకు దర్శనం అవకాశం కల్పించగా, వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన మనిషికి ప్రశాంతత అందిస్తుందని, ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ ఆలయ నిర్మాణం ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. భగవంతునికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గొప్ప అదృష్టమని పేర్కొన్నారు .స్థానిక ప్రజలు మాట్లాడుతూ, మాజీ కార్పొరేటర్ రాగం ప్రాంత అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, విద్య సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజల ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, నాయకులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



## అపూర్వమైన భారత్, జపాన్ దేశ స్నేహ సంబంధాలు

### జపాన్ ప్రతినిధుల భారత సాంస్కృతిక పర్యటన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20 : భారత్, జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర అన్నారు. జపాన్ తూర్పు ప్రాంతం వైజ్ మెన్ క్లబ్ ల నిర్వహణలో సాయితమా వై.ఎం.సి.ఎ. నుంచి 8 మంది యువ సభ్యుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా హైదరాబాద్ వైజ్ మెన్ క్లబ్, వై.ఎం.సి.ఎ.లు సంయుక్తంగా ఆధ్వరంలో సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వసుంధర పాల్గొని ప్రసంగించారు. సాంస్కృతిక పర్యటనలు వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహసంబశీధాలను, మైత్రిని పెంపొందిస్తాయన్నారు. జపాన్ లోని నగోయ నగరం గుడ్ విల్ రాయబారి డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి జపాన్ ప్రతినిధులను పరిచయం చేశారు. ఈ పర్యటన లో భాగశీగా జపాన్ ప్రతినిధులు భారత దేశ సంస్కృతిని, సంప్రదాయాలను, ప్రజల జీవన విధానాన్ని, విద్యా బోధనా పద్దతులను అధ్యయనం చేస్తారని వేమరాజు విజయ కుమార్ వివరిం చారు. అలాగే చరిత్రాత్మక కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వై.ఎం.సి.ఎ. ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ గైయస్, డాక్టర్ బిజె వినయ్ స్వరూప్, హైదరాబాద్ క్లబ్ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, బివి నారాయణరావు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ కనకదుర్గమ్మ వారి దివ్య దేవాలయంలో ద్వారశక్తి అమ్మవారు,వారాహి అమ్మవారు, మహాలక్ష్మి అమ్మవారు, సరస్వతి దేవి అమ్మవారు, శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్ల విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి సతీమణి పద్మమ్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అయినోలు సత్యన్నారాయణ చార్యులు, ఉపార్చకులు శాండిలియా మరియు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చినటువంటి స్వాములచే అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా భారీగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం మహా అన్నప్రసాదాన్ని అందరూ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# బీసీల చైతన్యమే నిజమైన రాజకీయ శక్తి

- బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం జరుగుతుంది
- బీసీలు రాజకీయ అవగాహన పెంపొందించుకోవాలి
- తద్వారాన్ని అగ్రకులాల అధికారాన్ని అడ్డుకోగలం
- నిరంతరం అగ్రకుల పార్టీల ఆగడాలను పరిశీలించాలి
- దాంతో ప్రజల్లో కూడా బీసీలపై నమ్మకం కలుగుతుంది
- బీసీలు అనుచరులుగా కాకుండా రాజకీయ శక్తిగా ఎదగాలి శక్తిగా ఎదగాలి
- మన ఆలోచన సాధన సమితి "మాస్" అధ్యక్షులు కటకం నర్సింగరావు

హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీల చైతన్య నిజమైన రాజకీయ శక్తిని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు.

నాగోల్‌లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గంగపుత్ర, యాదవ, వడ్డెర కులాల ప్రతినిధులకు నాయకత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాస్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అనుచరులుగా కాకుండా నాయకులుగా ఎదగాల్సిన సమయం వచ్చిందన్నారు. బీసీలలో నాయకత్వ లక్షణాలు



పెంపొందించుకోవాలని, వారిని సమర్థ నాయకులుగా తీర్చిదిద్దడమే మాస్ లక్ష్యమని స్పష్టం చేశారు. బీసీల చైతన్యమే రాజ్యాధికారానికి దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు పూస నరసింహ మాట్లాడుతూ, బీసీల నాయకత్వ లేమి వల్ల ఆధిపత్య కులాలు రాజకీయాలు మరియు వ్యాపారాల్లో ఆధిపత్యం సాధిస్తున్నాయని అన్నారు. బీసీలకు రావలసిన అవకాశాలు, ఫలాలు ఇతరుల చేతికి వెళ్లకుండా ఉండాలంటే విద్య, వైద్య మరియు సామాజిక చైతన్యాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల చైతన్యమే నిజమైన శక్తి, అదే రాజ్యాధికారానికి మార్గమని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకట్ యాదవ్, నిమ్మల సత్యం, మంగలి పెల్లి శంకర్, పెద్దవూర బ్రహ్మయ్య, భరద్వాజ్, శ్రీకాంత్, మునగాల మురళీకృష్ణ చారి, నర్సింగ్, గుండ్ల ఆంజనేయులుగౌడ్ ,నక్క మహేష్ యాదవ్ ,దేరంగుల కృష్ణ ,జక్కుల బాలరాజ్ యాదవ్, అమృతం మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

# 27న ధర్నా చౌక్ ఆక్రందన దీక్షకు అందరూ రావాలి

● పోస్టర్ ఆవిష్కరించిన బీసీ నేతలు ● బడ్జెట్లో మేమెంతో మాకంతా ఇవ్వాలి ● 21 బీసీ కార్పొరేషన్ లో కేటాయించిన 44 వేల కోట్లను విడుదల చేయాలి ● బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి 50 వేల కోట్లు కేటాయించాలి ● 12 ఏళ్ల బడ్జెట్లో బీసీలకు చేసిన ఖర్చు 0.8% మాత్రమే ● వచ్చే నెలలో ఉమ్మడి పది జిల్లాల్లో సభలు ● ఎన్టీఆర్ హయాంలోనే బీసీలకు న్యాయం ● ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను బీసీలకు ఇవ్వాలి ● పార్టీలకు అతీతంగా దీక్షను విజయవంతం చేయాలి ● బీసీ నేతలు బాలరాజు గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 12 ఏళ్లుగా రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఈనెల 27న ధర్నా చౌక్ లో నిర్వహించే బీసీల ఆక్రందన దీక్షకు పార్టీలకు అతీతంగా హాజరుకావాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో బీసీ పొలిటికల్ ఫోరం వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన రెండు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్, చిరంజీవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర, ఎలికట్టే విజయ్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథులు మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రూ. 3.05 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్ర జనాభాలో 61 శాతానికి పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. బడ్జెట్లో మేమెంతో మాకు అంత ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసినట్లు తెలిపారు. బీసీలను విద్యా, ఉద్యోగ రాజకీయాలలో అణిచి వేస్తున్నట్లుగా చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సబ్ ప్లాన్ రూ .50వేల కోట్లతో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలను బీసీ నేతలకు కేటాయించాలని సూచించారు. వచ్చే నెలలో ఉమ్మడి పది జిల్లాలలో బీసీల సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. కవిత పెట్టే కొత్త పార్టీ తెలంగాణకు అవసరం లేదని, అధికారంలో ఉన్నప్పుడు బీసీల అన్యాయంపై మాట్లాడని కవితను తాను నమ్మమని అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ.. పొలిటికల్ పార్టీలన్నీ మూకుమడిగా బీసీలను అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రూ. 29 లక్షల కోట్ల బడ్జెట్ వ్యయం కాగా ఇందులో బీసీలకు కేటాయించిన నిధుల్లో ఖర్చు చేసింది కేవలం 0.8% మాత్రమే అన్నారు. బీసీ కార్పొరేషన్లకు రూ .65 వేల కోట్లు కేటాయించి రూ .31 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో కేటాయించింది కేవలం రూ. 2000 కోట్లు మాత్రమేనని అన్నారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు పదివేల కోట్లు చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ నెల 27న జరిగే నిరసన దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు సింగం నాగేష్ గౌడ్, ఎర్రమాద వెంకన్న నేత, నాగభూషణం, బోయ గోపి, కర్నాటి మనోహర్, లింగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాధిరోహకుడికి ఎమ్మెల్యే అభినందలు



దుండిగల్ మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపేట్ కు చెందిన యువకుడు, పర్వతాధిరోహకుడి పల్పునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని కలిసి ఈ సంవత్సరం ఏప్రిల్ లో చేపట్టనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ వివరాలు తెలియజేయగా ఎమ్మెల్యే పల్పునూరి తులసీరెడ్డిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యున్నత శిక్షణ పొందుతూ పర్వతాధిరోహణలో ఎన్నో విజయాలు సాధించి, రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ కు మరింత పేరు తేవాలన్నారు. పర్వతాధిరోహణలో మంచి పేరు గడుస్తున్న తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం 2026కు ఎంపికైన డా. పట్నాల. సావిత్రి సమాజ సేవలో విశిష్ట కృషి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : వాజ్ పేయి అద్వాని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య సమర యోధుడు " ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం 2026" కోసం ప్రముఖ సామాజిక సేవకురాలు, మరియు హ్యూమన్ రైట్స్ కార్యకర్త, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన పట్నాల సావిత్రి సీనియర్ సోషల్ వర్కర్ ,మోటివేషన్ స్పీకర్, సాహితీ కర్త మరియు. భారతీయ సాంస్కృతిక కళా రంగాల కార్యక్రమ నిర్వాహకురాలు. ఇబ్రహీంపట్నం కాన్స్టెన్సీ అబ్దుల్లాపూర్మెట్ మండలం మునగనూరు గ్రామం ఆదర్శ నగర్ కాలనీ కి చెందిన పట్నాల సావిత్రి , సేవా కార్యక్రమాలలో విశిష్ట కృషి చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు సమాజానికి స్వచ్ఛందంగా నిస్వార్థంగా అందిస్తూ తన వ్యక్తిగతంగా. తన సొంతంగా పేద ప్రజలకు ఆసరాగా అండగా ఉండి.. ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని పూరి గుడిసెల్లో ఉన్న పేద ప్రజలకు అన్నదానం, వస్త్ర దానం ,మరియు కొంత డబ్బును ఇచ్చి ఆదుకుంటున్నారు, ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని వారికి ఉద్యోగాలకు అర్హులైన వారిని తనకి తెలిసిన కంపెనీస్లో ఉద్యోగ అవకాశాలను ఇవ్వడానికి కృషి చేస్తున్నారు.. మోటివేషన్ ద్వారా ఒక చక్కటి అవేర్నెస్ ప్రోగ్రాం ని కూడా నిర్వహించి వారి జీవితాల్లో దృఢ సంకల్పాన్ని,మనో ధైర్యాన్ని నింపి ఒక కొత్త జీవితానికి మార్గదర్శకంగా నిలబడుతున్నారు నేటి యువత సమాజ నిర్మాణానికి గట్టి పునాదులుగా ఎదగడానికి యువతను చైతన్య పరుస్తున్నారు.. 20 సంవత్సరాల నుంచి సమాజ సేవా కార్యక్రమాలలో ఎన్నో సేవలు అందిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపును పొందారు. పట్నాల సావిత్రి గారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి వాజ్ పేయి అద్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22 ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా నిరంతర సమాజంలో సేవలు చేస్తున్నటువంటి వారికి ఆన్లైన్ ద్వారా అవార్డ్స్ అందించడం జరిగింది . అవార్డు అందించినవారు గిద్దలూరు కు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి .యస్. నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్.

# జెడ్‌స్కేలర్ , ఎయిర్‌టెల్ భాగస్వామ్యంతో ఏఐ సైబర్ థ్రెట్ రీసెర్చ్ సెంటర్




తెలంగాణ బ్యూరో ప్రతినిది : క్లౌడ్ సెక్యూరిటీలో అగ్రగామిగా ఉన్న జెడ్‌స్కేలర్ , భారతదేశపు అతిపెద్ద టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ ("ఎయిర్‌టెల్") భాగస్వామ్యంతో ఏఐ ఒ సైబర్ థ్రెట్ రీసెర్చ్ సెంటర్ – ఇండియాను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ బహుళ-భాగస్వామ్య డిజిటల్ చొరవ జాతీయ సైబర్ స్థితిస్థాపకతను అభివృద్ధి చేయడానికి, భారతదేశ ఆర్థిక మరియు జాతీయ భద్రతకు అవసరమైన రంగాలు, పరిశ్రమలు మరియు ఆస్తులను రక్షించడానికి, టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్ మరియు శక్తి, అలాగే డిజిటల్ వినియోగదారులను రక్షించడానికి మరియు భారతదేశం యొక్క వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ పర్యావరణ వ్యవస్థ అంతటా విశ్వసనీయ ఏఐ స్వీకరణను వేగవంతం చేయడానికి అంకితం చేయబడింది. భారతదేశం చాలా కాలంగా జెడ్‌స్కేలర్ యొక్క సాంకేతిక ఆవిష్కరణ మరియు సైబర్ పరిశోధనలకు కీలక కేంద్రంగా ఉంది, దేశంలో జెడ్‌స్కేలర్ యొక్క పరిశోధనా ప్రతిభలో గణనీయమైన వాటా ఇక్కడే ఉంది. ఈ పరిశోధనా కేంద్రం ప్రైవేట్ రంగం, ప్రభుత్వ రంగం, విద్యాసంస్థ మరియు ప్రభుత్వం మధ్య సహకారం కోసం జాతీయ వేదికగా జెడ్‌స్కేలర్ కార్యకలాపాల విస్తరణగా ఉపయోగపడుతుంది.

"ఎయిర్‌టెల్‌లో, మా కస్టమర్‌లను మరియు దేశం యొక్క డిజిటల్ ఫాబ్రిక్‌ను రక్షించడం మా నిబద్ధత. జెడ్‌స్కేలర్ తో ఈ భాగస్వామ్యం ఈ నిబద్ధత యొక్క గణనీయమైన విస్తరణను సూచిస్తుంది, ఇది మా ఏఐ సామర్థ్యాల శక్తిని మరియు దేశం యొక్క విస్తరిస్తున్న డిజిటల్ పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి సైబర్ భద్రతా పరిశోధన కోసం లోతైన స్థాయిని మిళితం చేస్తుంది" అని భారతీ ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్-చైర్మన్ గోపాల్ విట్టల్ అన్నారు.

జెడ్‌స్కేలర్ సిఈఓ, ఛైర్మన్ మరియు వ్యవస్థాపకుడు జే చౌదరి మాట్లాడుతూ "భారతదేశం సాటిలేని జనాభా స్థాయిలో డిజిటల్ వ్యవస్థలను నిర్మిస్తోంది. హైపర్-కనెక్ట్ చేయబడిన ప్రపంచం కోసం ఎప్పుడూ రూపొందించబడని లెగసీ ఫైర్‌వాల్‌లు మరియు విపీఎన్లతో మీరు ఈ స్థాయి ఆశయాన్ని పొందలేరు. దీనికి డిజైన్ ద్వారా సురక్షితమైన ఆధునిక జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్ అవసరం," అని అన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20) మున్సిపాలిటీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీత, కౌన్సిలర్ ల పదవి బాధ్యతల స్వీకరణ లో ఆయన పాల్గొని వారిని సన్మానించి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తోనే సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీ బిజెపితో మునిసిపాలిటీలో పొత్తుకుదురుచుకుందని ఎమ్మెల్యే చెప్పారు. బిఆర్ఎస్ పార్టీనాయకులు నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కలిసి రావాలని సూచించారు. సోషల్ మీడియాలో బూతు పోస్టులు ఆపాలని, పోస్టులు పెట్టేవారు ముందు వారి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పాలనలో మునిసిపాలిటీ అభివృద్ధి జరగ లేదంటున్న బిఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు. మున్సిపాలిటీలోని 15 వార్డులకు గాను ఓకే ఒక్క స్థానంలో కాంగ్రెస్ ను గెలిపించినా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆమనగల్లు లో అన్ని డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ లు నిర్మించి, డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని చెప్పారు.

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల అహంకారపు మాటలకు బుద్ధి చెప్పాలని సిద్ధాంతాలు వేరైనా మున్సిపాలిటీలోకాంగ్రెస్ తో జతకట్టామని చెప్పారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో లేని ఆ పార్టీతో అభివృద్ధి జరగదని, ఆమనగల్లు అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చినట్లు వివరించారు. సొంత పార్టీ నేతలకే చీర, గాజులు పంపిన ఘనత బిఆర్ఎస్ నేత కే దక్కిందని, పార్టీ కౌన్సిలర్ ను కాపాడుకోలేని దుస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేష్, అనిత ,వెంకటయ్య, సునీత, నిరంజన్ నాయక్, ధోళి, మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ, కాంగ్రెస్, బిజెపి నాయకులు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్,బాలాజీ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, గుర్రం కేశవులు, హరిప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మానయ్య,జగన్, సత్యం, శ్రీశైలం, శ్రీకాంత్, హలీం, సురేష్, మహేష్, ఫరీద్, మైసయ్య, జలాల్, శ్రీధర్, కుమార్,కమిషనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనాలే కేంద్రంగా... పనుల్లో వేగం పెంచండి

**▶▶ "వర్షాకాలానికి ముందే నాలాల పూర్తి.. ప్రజలకు ఉపశమనం" ▶▶ "తక్షణమే ప్రారంభించాల్సిన ఎస్ ఎన్ డి పి నాలాలు" ▶▶ "జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్షా సమావేశం"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): మహేశ్వర నియోజకవర్గం, బడంగ్పేట్ సర్కిల్ పరిధిలో పెండింగ్ అభివృద్ధి పనులపై సబితా ఇంద్రారెడ్డి ఘాటైన స్వరంతో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి) అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా పనుల వేగవంతంపై దిశానిర్దేశం చేశారు.వేసవిలోనే పూర్తి.. వర్షాలకల్లా ప్రజలకు అందుబాటులోకి నిధులు మంజూరై ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎస్ ఎన్ డి పి నాలా పనులను వచ్చే రెండు నెలల్లోనే పూర్తి చేయాలి అని ఎమ్మెల్యే కఠినంగా ఆదేశించారు.వర్షాకాలం మొదలయ్యేలోపు అన్ని నాలా పనులు ప్రజలకు అందుబాటులోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. నాళాలున్న ప్రాంతం సుమా ప్యారడైజ్ నుండి పీ ఎం ఆర్ గార్డెన్ వరకు, ఎం సీ ఆర్ కాలనీ నుండి సీతా మెడోస్ వరకు, నవయుగ కాలనీ నుండి సాయి కృష్ణ కాలనీ వరకు, ఎర్రకుంట నుండి స్వేచ్ఛ నివాస్ వరకు, చిత్తం బాయ్ నుండి మీర్ పేట్ చెరువు వరకు, సున్నం చెరువు నుండి మాసబ్ చెరువువరకు, సుధమ అనుకుంట నుండి బాలాపూర్ పెద్ద చెరువువరకు,బాలాపూర్ పెద్ద చెరువు నుండి కొత్త మానుకుంట వరకు,బురాన్ఖాన్ చెరువు నుండి బాలాపూర్ పెద్ద చెరువు వరకు ,పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్నుండి వెంకటేశ్వర కాలనీ వరకు,మంత్రాల చెరువు నుండి చందన చెరువు వరకు , ఈ పనులన్నింటిని తక్షణమే ప్రారంభించాలి, ఇదే స్పష్టమైన ఆదేశం అన్నారు.టెండర్ ఉన్నా లేకున్నా.. పనులు ఆగకూడదు, టెండర్ కానివి, అత్యవసర అభివృద్ధి పనులపై సమీక్షించి అన్ని పనులు ఆలస్యం లేకుండా ప్రారంభించాల్సిందే అని సూచించారు.

ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బంది ఎక్కడా తలెత్తకుండా నిరంతర సరఫరా అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ముఖ్యంగా జలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తై ప్రారంభానికి నోచుకోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి వాటర్ ట్యాంకుల వల్ల నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని గుర్తించి, వెంటనే వాటర్ ట్యాంకులను ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించాలి అని స్పష్టంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలోశంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి,ఎస్ ఈ కిష్టప్ప, ఎస్ ఎన్ డి పి ఈ ఈ వరలక్ష్మి, డి ఈ అంజుమ్ సుల్తానా, డి ఈ వెంకన్న, ఏ ఈ లు తదితర సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం అనేది ప్రజల సమస్యలుగా మారుతుందని, ప్రణాళిక--పనితీరు--ఫలితం అనే మూడింటిలోనూ స్పష్టత ఉండాలంటూఅధికారులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్'కు ఫ్రీడమ్ ఆయిల్ మద్దతు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, వారికి సాధికారత కల్పించే లక్ష్యంతో 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమానికి ఫ్రీడమ్ ఆయిల్ తన మద్దతును కొనసాగిస్తోంది. జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేవా భారతి తెలంగాణతో దశాబ్ద కాలంగా కొనసాగుతున్న భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుతూ, వెనుకబడిన మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన బాలికల విద్యాభివృద్ధికి ఈ భారీ వార్షిక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, పాల్గొనేవారి సంఖ్యను పెంచే ఉద్దేశంతో ఫ్రీడమ్ ఆయిల్ తన దాతృత్వ భాగస్వామి సత్వా గ్రూప్‌తో కలిసి సత్వా నాలెడ్జ్ సిటీలో ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించింది. ఈ ఫ్లాష్ మాబ్ ద్వారా 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం ఒక బాలిక జీవితంపై, అలాగే సమాజంపై చూపుతున్న సానుకూల ప్రభావాన్ని ప్రదర్శించారు. కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల ద్వారా అర్థవంతమైన సామాజిక మార్పును తీసుకురావాలనే నిబద్ధతను ఇది ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో నమోదు చేసుకునే ప్రతి ఒక్కరూ, బాలికలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యక్షంగా భాగస్వాములవుతారు. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తును నిర్మించుకునే దిశగా బాలికలకు ఇది బలమైన పునాది వేస్తుందని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రజలు ఈ పరుగులో పాల్గొని, ప్రతి బాలికకు సమానమైన మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

గత పదేళ్లలో ఈ కార్యక్రమం 10 వేల మందికి పైగా బాలికల జీవితాలను ప్రభావితం చేసింది. ఈ దశాబ్ద కాలపు ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, మార్చి 1, 2026న గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న పరుగులో మరింత మంది పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఈ ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించారు. 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' ద్వారా ప్రతి అడుగు ఒక బాలిక భవిష్యత్తును మార్చే దిశగా ముందడుగు అవుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## మార్కెట్లోకి 'రిలీఫ్ వెల్నెస్' ఉత్పత్తులు ఆవిష్కరించిన నటి కాజల్ అగర్వాల్




తెలంగాణ బ్యూరో ప్రతినిది: హెర్బల్ ఫార్మాస్యూటికల్ బ్రాండ్ రిలీఫ్ వెల్నెస్ ఆయుర్వేద ఆధారంగా ఆధునిక ఫార్మా సైన్సును జోడిస్తూ భారత్లో తొలి 'స్మాల్ మాలిక్యూల్ హెర్బల్ ఉ త్ ్ప త్ ్త ల న ు రూపొందించింది.య వీటిని శు క్రవారం హైదరాబాద్లో నటీ కాజల్ అగర్వాల్ లాంచనంగా మార్కెట్లోకి విడుదల చేశారు. నానో డెలివరీ టెక్నాలజీతో రూపొందిన ఈ ఉత్పత్తులు సాధారణ హెర్బల్ ఎక్స్ట్రాక్ట్స్ కంటే 20 నుండి 30 రెట్లు వేగంగా పనిచేస్తాయని ఆ కంపెనీ వ్యవస్థాపకులు డోలెంద్ర ప్రసాద్ తెలిపారు. తమ టెక్నాలజీ ఆయుర్వేద పనితీరును క్లినికల్ స్థాయికి పెంచుతుందన్నారు. వీటిని మార్కెట్లోకి అందుబాటులోకి తేవడానికి ఇప్పటి వరకు రూ.10 కోట్ల వరకు వ్యయం చేశామని చెప్పారు. తొలుత 18 ఉత్పత్తులను ఆవిష్కరించామని.. మరో 25 ఉత్పత్తులను జోడించనున్నామని చెప్పారు. వీటిని తొలుత ఆన్లైన్ వేదికల్లో అందుబాటులోకి తెస్తున్నామని ఆ సంస్థ సిఇఒ తరుణ్ సింగ్ చౌవన్ తెలిపారు.

# బడంగ్‌పేట్‌లో రాజకీయ వేడి

**"ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్‌లో బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్య వాగ్వివాదం"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20):బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఒక్కసారిగా రాజకీయ హీట్‌కు కేంద్రంగా మారింది. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఎస్ ఎన్ డి పి ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో బీఆర్ఎస్--కాంగ్రెస్ నాయకుల మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.రివ్యూ మీటింగ్ వద్ద రాజకీయ నేతల ఉనికి... ప్రశ్నల వర్షం మారింది. సమీక్ష సమావేశం జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు అక్కడ ఉన్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సమావేశానికి చేరుకుని,ఈ విధంగా బీఆర్ఎస్ నేతలతో రివ్యూ మీటింగ్ నిర్వహించడమేంటి అంటూ సూటిగా ప్రశ్నించారు.దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది.ప్రోటోకాల్ ఎక్కడ..అప్పుడూ--ఇప్పుడూ ఒకేలా ఉండాలన్న డిమాండ్‌కాంగ్రెస్ నాయకులు చేశారు. గతంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కే ఎల్ ఆర్ నాదర్ గుల్ పర్యటన సందర్భంగా అధికారులు అక్కడికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.హోదా లేని వ్యక్తి వెళ్లినప్పుడు లేని ప్రోటోకాల్, ఇప్పుడు ఎందుకు కనిపిస్తోందని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రివ్యూ మీటింగ్ హాల్‌లోకి బీఆర్ఎస్ నాయకులకు ఎలా అనుమతి ఇచ్చారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.